# మీ జాబులు - మా జవాబులు




ప్ర. పొడుపుకథలు, పదచదరంగం మొదలైన వాటికి సమాధానములు పంపడానికి చిరునామా ఒక్క 'తుదిపలుకు' లోనే ఇవ్వడము జరిగింది. వేరే ఇంకెక్కడైనా ప్రస్థావిస్తే బాగుండేది.

జ. మీరన్నట్లు ఈ సారి రెండు-మూడు చోట్ల చిరునామా తెలియజేయడము జరిగింది. వచ్చేసంచిక నుండి సమాధానములు పంపవలసిన అన్ని శీర్షికలలోనూ చిరునామా తెలియజేస్తాము.

ప్ర. ఉగాది సంచిక రంగులలో చాలా అందముగా ముచ్చట గొలిపేటట్లు ఉన్నాది. మీకు మా అభినందనలు. మా మిత్రులకు కూడా ఈ పత్రిక గురించి తెలియజేసాము. వచ్చే సంచిక కోసము ఎదురుచూస్తున్నాము.

జ. మీ అభిమానానికి ధన్యవాదములు. పత్రికను ఇంకా అందముగా తీర్చిదిద్దడానికి కృషిలోపము లేకుండా ప్రయత్నిస్తున్నాము.

ప్ర. కార్టూన్లు, మరికొన్ని కథలు, హాస్యాన్ని అందించే సన్నివేశాలూ మొదలైనవి ప్రచురిస్తే బాగుంటుంది.

జ. కథల సంఖ్య పెంచే ప్రయత్నము చేస్తున్నాము. గత సంచికలో కథానిక హాస్యాన్ని అందించిందనే భావిస్తున్నాము. కార్టూన్లు త్వరలో ప్రచురించే ఆలోచన ఉంది. ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ప్ర. ఇప్పుడు ప్రచురిస్తున్న శీర్షికలతోబాటూ, పిల్లలు పాడిన పాటలు Audio గా అందిస్తే బాగుంటుంది. తద్వారా ఆ పాటలను ఎలా పాడాలో (Tune) కూడా తెలుస్తుంది.

జ. చాలా మంచి సలహా. దసరా సంచికలో ప్రచురించిన దసరాపద్యాన్ని Tune తో అందించాలని ప్రయత్నం చేసాము. కాని అనివార్యకారణాలవలన అది వీలు పడలేదు. త్వరలో మీకు Audio & Video తో కూర్చిన శీర్షికలు అందించే ప్రయత్నము చేస్తాము.

ప్ర. ఈ పత్రికను English లో కూడా ప్రచురించవచ్చు కదా! తెలుగు చదవడము రానివారికి ప్రయోజనకరముగా ఉంటుంది.

జ. ఆ ఆలోచన అయితే ఉంది. ఈ పత్రికను తెలుగులోనే కాక, ఇతర భారతీయ భాషలలో కూడా ప్రచురించాలనేది మా ఆకాంక్ష. కాని అది ఇప్పటిలో సాధ్యము కాదు. దానికి సహకరించే వ్యక్తులు తారసపడినప్పుడు మాత్రమే అది సాధ్యము.